క్లుప్తంగా

అంధులకు రగ్గుల పంపిణీ



వరంగల్: ఎంజీఎం ఏట రావుల చైతన్య.. తన తల్లి రావుల కమల జ్ఞాపకార్థం వరంగల్ కొత్తవాడలోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలోని విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైతన్య కుటుంబ సభ్యులు స్వర్ణలత, అభినయ్‌సాయి, ప్రణవి పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ



కాజీపేట రూరల్: హైదరాబాద్‌లో జరిగిన మార్షల్ ఆర్ట్స్ కరాటేలో కాజీపేట దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ అందుకున్నారని హెడ్ మాస్టర్ కృష్ణమూర్తి తెలిపారు. ఈమేరకు జి.మేఘన, జి.మేఘాంత్‌ను బుధవారం అభినందించారు. కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ జి.నర్మద, విజయకుమార్, కిషోర్, సంతోష్‌కుమార్, కొండపర్తి రవిందర్, సత్యపాల్, సునీత, శ్రీనివాసులు, మహేష్, అంబప్రసాద్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంట్‌లో సత్తా



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బీటెక్ విద్యార్థిని కృతిక ప్రియచందన్.. ఈనెల 3నుంచి 7వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర యూత్ పార్లమెంట్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి అందుకున్నారు. దేశవ్యాపితంగా జరగబోయే పార్లమెంట్ భవనంలోని సెంటర్ హాల్‌లో ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో ఈనెల 23న జరగనున్న కార్యక్రమంలో తెలంగాణ తరఫున తన ప్రసంగాన్ని వినిపించనున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, అధ్యాపకులు బుధవారం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సదానందం, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



మడికొండ: ఎన్‌ఆర్‌ఐ తక్కళ్లపల్లి అరవింద రావు జన్మదినం సందర్భంగా అరవింద్ యువసేన ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకుడు చందరాజు సునీల్, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బి.రవీందర్, ఉపాధ్యాయులు హరి, రవీందర్, సుమ, సోమయ్య, స్థానికులు వెంకటయ్య, మహేష్, కడారి దేవయ్య, సాంబయ్య, యూత్ నాయకులు సోమారపు దాసు, చంద్రశేఖర్, కృష్ణంరాజు, అమృత్, వినయ్, గిరిధర్, భరత్, తిరుపతి పాల్గొన్నారు.

హిమ చిట్స్ వార్షికోత్సవం



హన్మకొండ చౌరస్తా: హిమ చిట్‌ఫండ్ 32వ వార్షికోత్సవ వేడుకలను హనుమకొండ కాంగ్రెస్ భవన్ సమీపంలోని చిట్‌ఫండ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్‌ఫండ్ చైర్మన్, ఎండి బిల్లా గోపాల్‌రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. సంస్థ వ్యాపార ప్రయోజనాల కంటే సభ్యుల ఆర్థిక అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. 32 ఏళ్లుగా వినియోగదారుల నమ్మకాన్ని కాపాడుకుంటూ విజయవంతంగా చిట్‌ఫండ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ హరికిషన్, సిబ్బంది మనోహర్, విజయ్‌కుమార్, హరిచందన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, వేణుమాధవ్, మురళి, సుధాకర్, సమ్మయ్య, చంద్రమౌళి, జయంత్‌కుమార్, శ్రీనివాస్, రజని, లలిత, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

అదనపు బాధ్యతల స్వీకరణ

వరంగల్ రూరల్: జెడ్పీ సీఈఓగా డీఆర్‌డీఓ ఎం.సంపత్‌రావుకు బుధవారం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు డిప్యూటీ సీఈఓ బి.సాహితీమిత్ర నుంచి సంపత్‌రావు బాధ్యతలు స్వీకరించారు. కాగా.. జెడ్పీ ఉద్యోగులు, సిబ్బంది సంపత్‌రావుకు అభినందనలు తెలిపారు. అయితే వ్యక్తిగత సమస్యల వల్ల తాను జెడ్పీ సీఈఓగా కొనసాగలేనని సాహితీమిత్ర కలెక్టర్‌ను అభ్యర్థించారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సంపత్‌రావు అదనపు బాధ్యతలు స్వీకరించారు.

మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు

మడికొండ: కాజీపేట మండలంలోని పలు గ్రామాల్లోని శివకేశవ ఆలయాలు మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. గురువారం నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు మెట్టుగుట్టపై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కార్యనిర్వాహణధికారి శేషభారతి, చైర్మన్ దువ్వ నవీన్.. ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే చలువ పందిళ్లు వేసి ఆలయాలకు రంగులద్ది విద్యుత్ దీపాలను అమర్చారు. మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఉదయం మేలుకొలుపు, 4.30గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 9గంటల వరకు అర్చనలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. రాత్రి 8గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ముస్తాబవుతున్న మెట్టుగుట్టలోని ఆలయం



కాశిబుగ్గ: తాలిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

మెట్టుగుట్టపై ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

మడికొండలోని మెట్టు రామలిగేశ్వరస్వామి ఆలయంపై మహాశివరాత్రి నవరాత్రోత్సవాల ఏర్పాట్లను సెంట్రల్‌జోన్ డీసీపీ అబ్దుల్ బారీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల పార్కింగ్, క్యూలైన్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు, చైర్మన్ దువ్వ నవీన్, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్‌రెడ్డి, నార్లగిరి కుమార్, బుర్ర సంధ్యారాణి, బొల్లికొండ వినోద్, గాండ్ల భిక్షపతి, దండిగం రాజు, నాయకులు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో శివపార్వతుల కల్యాణం

కాశిబుగ్గ: కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో మహా శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడోరోజు బుధవారం ఆలయ ప్రధాన అర్చకుడు కక్కిరేణి రవీంద్రనాథ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ఆవరణలో అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర శివపార్వతుల కల్యాణం సాయంత్రం కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు వడిచెర్ల సదానందం, గోనె జగదీశ్వర్, మండల శ్రీరాములు, గుండేటి కృష్ణమూర్తి, వైకుంఠం, ఓం ప్రకాష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఈఓల కృషి అభినందనీయం

హన్మకొండ: తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత క్షేత్రస్థాయిలో పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో మండల పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఎంపీఈఓ)ల కృషి ఎంతో ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశంసించారు. హనుమకొండ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీఈఓల 2023 డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు.



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి, తదితరులు

హసన్‌పర్తి: 55వ డివిజన్ కోమటిపల్లికి చెందిన లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందించారు.

కేయూ సమస్యలను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలి



రాజేందర్‌రెడ్డితో భేటీ అయిన నాయకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డిని కేయూ విద్యార్థి సంఘాల బాధ్యులు కోరారు. ఈమేరకు రాజేందర్‌రెడ్డిని బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలువాల కార్తీక్, కేయూ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ మంద వీరస్వామి, కేయూ జేఏసీ చైర్మన్ తిరుపతియాదవ్, బాధ్యులు మేడ రంజిత్, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, కేయూ అధ్యక్షుడు మచ్చ పవన్ కళ్యాణ్, బీఎస్‌ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ బొట్ల మనోహర్, పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ సెక్రటరీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడికి 'రేడియో' దోహదం

హన్మకొండ: రేడియో కార్యక్రమాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, రేడియో ద్వారా అందిస్తున్న సలహాలు, సూచనలతో అధిక దిగుబడి సాధిస్తున్నారని రాష్ట్ర రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండ ఇందిరానగర్‌లోని స్వగృహంలో మదర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో రేడియో కిసాన్ దివస్ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులు వంజరపల్లి గ్రామానికి చెందిన కొడగాని శంకర్‌రావు, పల్లార్‌గూడకు చెందిన బానోత్ దేవ్‌సింగ్, మచ్చాపూర్‌కు చెందిన గడ్డం బుచ్చయ్యను సన్మానించారు. కార్యక్రమంలో లాడెళ్ల బాలు, రైతు నాయకులు సునీల్, విజయ్, సిలువేరు సాంబయ్య పాల్గొన్నారు.



రైతులను సన్మానిస్తున్న వెంకటేశ్వర్లు

అత్యాధునిక ప్రాజెక్టుల రూపకల్పనకు కృషి



మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్ రమణారావు

హసన్‌పర్తి: సమాజ ప్రయోజనాల కోసం కాకతీయ మెడికల్ కళాశాల, నిట్, కిట్స్‌లు కలిసి సరికొత్త ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్లు నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు అన్నారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సెర్ప్ ప్రయోజిత 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ఇన్ హెల్త్ కేర్' అనే అంశంపై రెండు రోజుల పాటు జరగనున్న సదస్సు బుధవారం ప్రారంభమైంది. సదస్సులో డాక్టర్ రమేష్, కళాశాల సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ప్రముఖ వైద్యులు రాంకుమార్‌రెడ్డి, సంజయ్, పవన్‌కుమార్, రవి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, సెర్ప్ ప్రాజెక్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కిశోర్, ఫిజికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకరాచారి పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి హోండా యాక్టివా స్మార్ట్

కాశిబుగ్గ: కొత్తగా వచ్చిన హోండా యాక్టివా హెచ్ స్మార్ట్‌ను వరంగల్ బొర్రా హోండా షోరూమ్‌లో హోండా కంపెనీ సేల్స్ ఇన్‌చార్జ్ సాగర్ సబినిస్, శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ ఏజీఎం సురేష్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా షోరూం ఎండీ ధీరజ్ మాట్లాడుతూ వినియోగదారులకు అనుకూలంగా హోండా స్మార్ట్ కీ తో యాంటీ థెఫ్ట్ సిస్టమ్, ఫ్యూయల్ ఎఫిషియంట్ టైర్స్, అలాయ్ వీల్స్, ఆరు రంగులలో అందుబాటులో ఉందని తెలిపారు. దీని ఎక్స్ షోరూం ధర రూ. 82,138 అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ బి.శ్రీనివాస్, మురళీప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాహనాన్ని విడుదల చేస్తున్న సంస్థ ప్రతినిధులు

సొంత ఖర్చుతో 50మందికి కంటి ఆపరేషన్లు



కంటి ఆపరేషన్ పత్రాలు అందజేస్తున్న అభినవ్

హన్మకొండ అర్బన్: 60 డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ తన పుట్టినరోజు సందర్భంగా గొప్ప ఉదారతను చాటుకున్నారు. వడ్డెపల్లిలో కంటిచూపు సమస్యతో బాధపడుతున్న 50 మందికి మిషన్ న్యూవిజన్ అనే కార్యక్రమం ద్వారా దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుప్రియ కంటి వైద్యశాల సహకారంతో తన సొంత ఖర్చుతో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు తెలిపారు. వడ్డెపల్లిలోని ప్రణయ్ పార్కు చమన్ వద్ద డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కంటి ఆపరేషన్ బాధితులకు మంజూరు పత్రాలను బుధవారం అందజేశారు.

ఇటుక ధరల పెంపును ఆమోదించాలి

ఖిలా వరంగల్: ఇటుక తయారీకి ఉపయోగించే ముడిసరుకు ధరలు మూడింతలు పెరగడంతో ఇటుక ధరలు పెపు అనివార్యమైందని, ఈక్రమంలో పెరిగిన ఇటుక ధరలను ప్రజలు ఆమోదించి ఇటుక బట్టీల యజమాన్యానికి సహకరించాలని వరంగల్ ఇటుక బట్టీల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోనుగుంట్ల శ్రీనివాస్ కోరారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీజన్ల వారీగా తయారయ్యే లైట్ వెయిట్ ఇటుక తయారీ ఖర్చులు మూడింతలు పెరగడంతో ఇటుక ధరను పెంచుతున్నట్లు చెప్పారు. అలాగే, విద్యుత్ చార్జీలు, రేగడి మట్టి, ఇటుక లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీలు, కార్మికుల కూలీరేట్లు భారీగా పెరిగాయన్నారు.

నగరంలో నేడు.. రేపు

నేడు జేఎన్‌ఎస్‌లో కబడ్డీ పోటీలు

వరంగల్ స్పోర్ట్స్: హనుమకొండ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మహ్మద్ వాజీర్‌ఖాన్ స్మారక ఇంటర్‌జోనల్ కబడ్డీ చాంపియన్‌షిప్‌ను గురువారం నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్ తెలిపారు.

నేటి నుంచి కేసీఆర్ హాకీ టోర్నమెంట్

వరంగల్ స్పోర్ట్స్: సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నయీంనగర్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుంచి కేసీఆర్ కప్ హాకీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కోచ్ శివరామ్ తెలిపారు. ఈమేరకు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను బుధవారం కలిసి ఆహ్వానించారు.

కందాల శోభారాణి సంస్మరణ సభ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పార్ట్‌టైం లెక్చరర్, కవి, రచయిత్రి, మానవ హక్కుల ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షురాలు డాక్టర్ కందాల శోభారాణి సంస్మరణ సభను ఈనెల 16న ఉదయం క్యాంపస్‌లోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పార్ట్‌టైం, కాంట్రాక్టు లెక్చరర్ల బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌పై సదస్సు

హన్మకొండ: కేంద్ర బడ్జెట్‌పై గురువారం సాయంత్రం 5 గంటలకు మేధావుల సదస్సు ఏర్పాటు చేసినట్లు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. హంటర్ రోడ్డులోని వేద బాంక్వెట్ హాల్‌లో జరిగే ఈ సదస్సులో రాణిరుద్రమ పాల్గొంటారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

3న వాగ్దేవిలో ప్రేరణ -2023 మీట్

మామునూరు: బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ఆధ్వర్యంలో మార్చి 3న ప్రేరణ -2023 కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ప్రారంభమైన కేసీఆర్ జన్మదిన వేడుకలు

వరంగల్ చౌరస్తా: సీఎం కేసీఆర్ మూడు రోజుల జన్మదిన వేడుకల్లో భాగంగా తొలిరోజు బుధవారం వరంగల్ అజంజాహి మిల్లు గ్రౌండ్ గులాబీమయమైంది. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు, ఉద్యమ పోరాట ఘట్టాల ఫొటోలు, వీడియోలను ప్రదర్శించారు. ఈ వేడుకలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, కార్పొరేషన్ల చైర్మన్లు బొల్లం సంపత్, మెట్టు శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, నాయకులు, తదితరులు వీక్షించారు.



ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న మంత్రి, తదితరులు

'విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్

హన్మకొండ: ఎన్నికలు సమీపిస్తుండడంతో విపక్ష పార్టీలకు చెందిన నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, ఈక్రమంలో వారి ఆరోపణలను పార్టీ కార్యకర్తలు తిప్పికొట్టాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఆర్‌ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, టీజీపీ రాష్ట్ర అధ్యక్షుడు యాదవరెడ్డి, రుణవిమోచన కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు, వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

ఆరాధ్యుడు.. సేవాలాల్ మహరాజ్

కరీమాబాద్: సేవాలాల్ మహరాజ్ అందరికి ఆరాధ్యుడని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 43వ డివిజన్ మామునూరులో సేవాలాల్ మహరాజ్ 284వ జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ చూపించిన సన్మార్గంలో ప్రతీఒక్కరు నడవాలని సూచించారు. గ్రేటర్ పరిధిలోని నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గోర్ మాటి మళావ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. మేయర్ సుధారాణి, కార్పొరేటర్లు అరుణ, చందన, జలగం అనిత, నాయకులు విక్టర్, పూర్ణచందర్, రంజిత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్

సమస్యల పరిష్కారమే సేవాలాల్‌కు నివాళి

న్యూశాయంపేట: గిరిజనుల సమస్యల పరిష్కారానికి పోరాడడమే సేవాలాల్‌కు ఘనమైన నివాళి అని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) హనుమకొండ జిల్లా కార్యదర్శి వాంకుడోతు వీరన్న నాయక్ అన్నారు. హనుమకొండ రాంనగర్‌లో సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

నాణ్యతతో కూడిన విద్య అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ వాసంతి

మామునూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి సూచించారు. ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగవ బెటాలియన్ ప్రాంగణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వాసంతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె.. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, గోవిందరావు, శ్రీనివాస్, కళ్యాణ, పద్మశ్రీ, సంపత్, సుజాత, విజయలక్ష్మి, అనిత, లత, రాజు, శోభారాణి, శాంతకుమారి, ఆర్‌పీ స్వాతి, భద్రయ్య, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, సర్వర్, శ్రవణ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

'కేసీఆర్' క్రికెట్ పోటీలకు సిద్ధం

కేయూ క్యాంపస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని టీఆర్‌ఎస్వీ, కాకతీయ క్రికెట్ అకాడమీ సంయుక్త అధ్వర్యంలో గురువారం నుంచి 25వ తేదీ వరకు కేసీఆర్ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఇందుకోసం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం సిద్ధమవుతోంది. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్గనైజర్లు ఫారుక్, బైరపాక ప్రశాంత్ తెలిపారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత, ఆర్థిక, సామాజిక రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అందజేయనున్న అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా స్త్రీ,శిశు సంక్షేమాధికారి సబిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'కంటి వెలుగు' శిబిరం తనిఖీ

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ గొర్రెకుంటలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటరమణ బుధవారం తనిఖీ చేశారు. రీడింగ్, ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాల పంపిణీ తీరును పరిశీలించారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించండి

వరంగల్ అర్బన్: నగరంలో నిర్వహించిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని హనుమకొండ సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు రాష్ట్ర పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌కు కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రి, చీఫ్‌విప్‌లకు ఆహ్వానం

హన్మకొండ కల్చరల్: రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో ఈనెల 17నుంచి 21వ తేదీ వరకు జరగునున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఆలయ ఈఓ శేషగిరి, ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆహ్వానించారు. ఈమేరకు వారికి ఉత్సవాల ఆహ్వాన పత్రికను వేర్వేరుగా అందజేశారు.

పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి

కాశిబుగ్గ: పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. శివనగర్, కాశిబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు బుధవారం సాయంత్రం నిర్వహించారు. కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ స్నాక్స్ అందజేసి మాట్లాడారు. తనవంతుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, రూ. 2,500 నగదు, రోజూ మినరల్ వాటర్ అందజేస్తానని తెలిపారు. అలాగే, నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కుమారస్వామి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సంసిద్ధం కావాలి

ఖిలా వరంగల్: పదవ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ పోగు అశోక్ సూచించారు. వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శారదాబాయి ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.

సహృదయ రజోత్సవాలు

విద్యారణ్యపురి: సహృదయ సాహిత్య సాంస్కృతిక రజోత్సవాల్లో భాగంగా రెండోరోజు బుధవారం హనుమకొండలోని సామజగన్మోహన్ స్మారక భవన్‌లో గిరిజామనోహర్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శమంతకమణి పద్యకావ్య కృతికర్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మంను అభినందించారు.

విక్రమ్‌కు యంగ్ సైంటిస్టు అవార్డు

హన్మకొండ: హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల డీన్ ఫర్ సైన్స్ డాక్టర్ జి.విక్రమ్‌కు పాండిచ్చేరి యూనివర్సిటీ యంగ్ సైంటిస్టు అవార్డును ప్రకటించింది. సొసైటీ ఫర్ ప్లాంట్ రీసెర్చ్, అండ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో ఇన్ఫర్మేటిక్స్, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ పాండిచ్చేరి యూనివర్సిటీ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్‌పై నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్‌లో డాక్టర్ జి.విక్రమ్ రిజిస్టర్ చేసిన పరిశోధనకు అవార్డు ఇచ్చారు.

తూర్పున ఎగిరేది కాంగ్రెస్ జెండాయే..

కాశిబుగ్గ: రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పున ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. 7వ రోజు బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్ర 20వ డివిజన్‌లో కొనసాగింది. కాశిబుగ్గ తిలక్ రోడ్డులోని కేవీఎస్ ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన పాదయాత్రలో పలు కాలనీల్లోని ప్రజలను సురేఖ కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, నల్గొండ రమేష్, మడిపెల్లి కృష్ణ, కూరతోట సదానందం, దాసరి రాజేష్, చిప్ప వెంకటేశ్వర్లు, కూచన రవిందర్, కుసుమ సతీష్, సయ్యద్ వసీం పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

న్యూశాయంపేట: ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు 58 జీఓ నంబర్ ప్రకారం పట్టాలివ్వాలని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందించారు.

'ఆయుష్మాన్ భారత్' రిజిస్ట్రేషన్ శిబిరం

రామన్నపేట: నగరంలోని 25వ డివిజన్ కీడీ కూప్ స్కూల్ సమీపంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకుడు కుసుమ సతీష్‌బాబు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం అని అన్నారు. కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, రఘునారెడ్డి, గడల కుమార్, జీలకర వీరస్వామి, పాక సుధాకర్, ఆకారపు మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

హసన్‌పర్తి: ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతిచెందిన ముచ్చర్లకు చెందిన ఓరుగంటి వేమన్‌రెడ్డి కుటుంబానికి స్థానిక నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యకమంలో స్థానికులు శ్రీధర్, చిర్ర రాజేష్, దామెర శ్యాం, శ్రవణ్, సాంబశివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అనిల్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు పరామర్శ

దేశాయిపేట: 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి సతీమణి వీర పరిమళ ఇటీవల మరణించారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పరిమళ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

కరాటే విజేతలకు అభినందనలు

వరంగల్ స్పోర్ట్స్: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 12వ తేదీన జరిగిన రెండవ ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో హనుమకొండ 5వ డివిజన్‌కు చెందిన క్రీడాకారులు బంగారు పతకాలను సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు బుధవారం కొత్తూరు జెండాలోని బీఆర్‌ఎస్ డివిజన్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు నలుబోలు ఆమెన్, శరవన్ కుమార్, అక్షయ్‌కుమార్, విష్ణుతేజ్, ధన్వీన్, దర్శన్ అనుశెట్టిలతో పాటు కరాటే మాస్టర్ సాయితేజను విద్యాసాగర్ అభినందించారు.



క్రీడాకారులతో తాడిశెట్టి విద్యాసాగర్